# వైభవంగా యూనిక్ పొలిటికల్ ఎంటర్ టైనర్ 'ధర్మస్థల నియోజకవర్గం' ట్రైలర్ లాంఛ్ ఈవెంట్

### సెప్టెంబర్ 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న 'ధర్మస్థల నియోజకవర్గం' సినిమా

జన తెలంగాణ సినిమా

మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తోన్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం.. సెప్టెంబర్ 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ఆర్ట్ డైరెక్టర్ భార్గవాచారి నౌండ్ల మాట్లాడుతూ – 'ధర్మస్థల నియోజకవర్గం' చాలా మంచి మూవీ. సెప్టెంబర్ 4న రిలీజ్ కు వస్తోంది. థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్ ఏలేందర్ మాట్లాడుతూ – ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేసే అవకాశం కలిగింది. మొత్తం ఐదు పాటలు ఉంటాయి. పాటలన్నీ మా గురువు గారు చంద్రబోస్ రాశారు. ఆయన ఈ చిత్రం కోసం రాసిన ఆరంభం అనే పాట అద్భుతంగా ఉంటుంది. ఈ పాటలోని రెండు లైన్స్ లోనే మొత్తం మా కథ సారాంశం రాశారు. సెప్టెంబర్ 4న మీ ముందుకు వస్తున్నాం. ప్రేక్షకుల ఆశీస్సులు మా సినిమాకు కావాలి. అన్నారు.

ప్రొడ్యూసర్ మేరుం భాస్కర్ మాట్లాడుతూ – మా మూవీని ఎంతో క్లారిటీతో రూపొందించారు దర్శకుడు




జై జ్ఞాన ప్రభ. 45 రోజుల్లో మొత్తం షూటింగ్ చేయాలని ప్లాన్ చేసుకున్నాం. అనుకున్నట్లుగా 45 రోజుల్లోనే మొత్తం ప్యాచ్ వర్క్ తో సహా షూటింగ్ కంప్లీట్ చేశారు. సినిమా ఔట్ పుట్ మీ అందరికీ నచ్చేలా వచ్చింది. థియేటర్స్ లో మీ ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు. యాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ – సినిమాను ప్యాషన్ తో నిర్మించే బ్యానర్ ఇది. ఇలాంటి బ్యానర్స్ బాగుంటే అందరూ బాగుంటాయి. ఈ చిత్రంలో ఒక బ్యూటిఫుల్ రోల్ చేశాను. డైరెక్టర్ కొత్త వారైనా ఎవరికీ అలా అనిపించలేదు. చాలా క్లారిటీతో సినిమాను రూపొందించారు. అన్నారు.

హీరోయిన్ వితికా షేరు మాట్లాడుతూ – ఈ చిత్రంలోని పాటలు విన్న తర్వాతే కథ విన్నాను. పాటలు, కథ బాగా నచ్చి ఈ సినిమా చేసేందుకు ముందుకొచ్చాను. డైరెక్టర్ గారికి ఫస్ట్ సినిమా అయినా బ్రిలియంట్ గా రూపొందించారు. ఇటీవల సినిమాలకు గ్యాప్ ఇచ్చాను. ఈ సినిమాలో డిఫరెంట్ క్యారెక్టర్ వచ్చింది కాబట్టే మూవీకి ఒప్పుకున్నాను. ఈ చిత్రాన్ని మీతో పాటే థియేటర్స్ లో చూసేందుకు వెయిట్ చేస్తున్నా. సెప్టెంబర్ 4న రిలీజ్ అవుతున్న మా సినిమాను చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నా. అన్నారు.

డైరెక్టర్ జై జ్ఞాన ప్రభ మాట్లాడుతూ – మా మూవీలో మంచి కథతో పాటు మంచి సాంగ్స్ కూడా కుదిరాయి. మా మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్ ఈ సినిమాకు బ్యూటిఫుల్ మ్యూజిక్ అందించారు. అలాగే చంద్రబోస్ గారి సాహిత్యం మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. ప్రొడ్యూసర్ భాస్కర్ గారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను రూపొందించారు. ప్రతి ఆర్టిస్ట్ మా మూవీకి సపోర్ట్ చేశారు. ఇందులోని నటీనటులు అందరికీ ప్రాధాన్యత ఉంటుంది. ప్రతి ఒక్కరికీ మంచి పేరొస్తుందని నమ్ముతున్నాం. నాలాంటి కొత్త దర్శకుడికి ఇలాంటి మంచి టీమ్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నా. నా వెనక వీళ్లంతా ఉన్నారనే ధైర్యం ముందుకు నడిపించింది. మా సినిమా ప్రేక్షకుల్ని ఏమాత్రం నిరాశపర్చదు. తప్పకుండా మీ అందరినీ ఎంగేజ్ చేసేలా ఉంటుంది. సెప్టెంబర్ 4న థియేటర్స్ కు వెళ్లి చూడాలని కోరుతున్నా. అన్నారు.

యాక్టర్ నటరాజ్ మాట్లాడుతూ – నాకు ఈ చిత్రంలో అవకాశం కల్పించిన మా దర్శక నిర్మాతకు థ్యాంక్స్. మా సినిమాకు చంద్రబోస్ గారు మంచి సాంగ్స్ రాశారు. డైరెక్టర్ జ్ఞాన ప్రభ గారు గతంలో నాలుగైదు సినిమాలు చేసి మాకు చెప్పకుండా దాచారేమో అనిపిస్తోంది. అంత అనుభవం ఉన్న దర్శకుడిలా ఈ సినిమాను రూపొందించారు. వితిక, శివకుమార్ కాంబినేషన్ లో నాకు ఎక్కువ సీన్స్ ఉన్నాయి. శివకుమార్ తో మంచి ఫైట్స్ కుదిరాయి. ఒక మంచి మూవీతో మీ ముందుకు వస్తున్నాం. మీ బ్లెస్సింగ్స్ కావాలని కోరుకుంటున్నాం. అన్నారు.

లిరిక్ రైటర్ చంద్రబోస్ మాట్లాడుతూ – ఈ సినిమాలో ఐదు మంచి సాంగ్స్ రాసే సందర్భాలు కల్పించిన మా డైరెక్టర్ గారికి థ్యాంక్స్. నాకు రంగస్థలం తర్వాత పాటల పరంగా అంత సంతృప్తిని సంతోషాన్ని కలిగించిన చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. విభిన్నమైన సందర్భాలుకు వినూత్నమైన సాహిత్యం అందించే అవకాశం రంగస్థలం తర్వాత ఈ సినిమాకే దక్కింది. ఈ సినిమా మనసంతా నిండి నా భుజాలపై మోసేదాకా వచ్చింది. ఈ చిత్రంలో న్యాయం చేయరా దేవుడా, ధర్మో రక్షతి రక్షితః, ఆరంభం, కొడుకో కొడుకో, కాలం ..ఇలా ఐదు పాటలు భిన్నమైన సందర్భాల్లో వస్తాయి. ఎంతో ఆనందంగా ఈ పాటలు రాశాను. మహావీర్ తన సంగీతంతో నా పాటలకు ప్రాణం పోశాడు. ఈ సినిమాతో మహావీర్ కు ఎన్నో అవకాశాలు రావాలని కోరుకుంటున్నా. శివ, నటరాజ్ కు ఈ సినిమాతో మంచి పేరు రావాలి. ప్రతిఘటన సినిమాలో విజయశాంతికి ఎలాంటి క్యారెక్టర్ లభించిందో ఈ చిత్రంలో వితికకు అలాంటి పవర్ ఫుల్ రోల్ లభించింది. ఆమె చుట్టూనే కథంతా తిరుగుతుంటుంది. ఒక రైట్ టైమ్ లో వితికకు రైట్ క్యారెక్టర్ వచ్చింది. డబ్బులు వచ్చేలా చేస్తేనే మంచి సినిమా అనే నమ్మకాన్ని వదిలి మంచి సినిమా చేస్తే డబ్బులు వస్తాయని మనసారా నమ్మి ఈ సినిమాను రూపొందించాడు దర్శకుడు జై జ్ఞాన ప్రభ. ఎన్నో మంచి కథలు ఆయన దగ్గర ఉన్నాయి. ఫ్యూచర్ లో మంచి సినిమాలు చేయబోతున్నాడు. ఈ చిత్రానికి మీ ఆదరణ దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు

నటీనటులు – సాయికుమార్, సుమన్, నటరాజ, రాయంచ కొక్కుర వరుణ్ సందేశ్, వితికా షేరు, రాజా రవీంద్ర, రాజీవ్ కనకాల , కాలకేయ ప్రభాకర్, పృథ్వి, శివ తదితరులు నటించిన ఈ చిత్రానికి

లిరిక్స్: చంద్రబోస్,
సింగర్: సునీత,
డి ఓ పి: వెంకట హనుమ,
ఫైట్స్: నందు మాస్టర్,
కొరియోగ్రఫీ: శ్రష్టి వర్మ,
డైలాగ్స్: అస్లాం,
ఎడిటింగ్: సాయిబాబు తలారి,
సంగీతం: మహావీర్ ఏలేందర్
ఆర్ట్: భార్గవాచారి నౌండ్ల ,
పి ఆర్ ఓ: బి. వీరబాబు,
నిర్మాత: మేరుం భాస్కర్,

# మిస్సింగ్ మేఘన 2nd లిరికల్ ను లాంచ్ చేసిన స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు

జన తెలంగాణ సినిమా

ఫస్ట్ కాపీ మూవీస్, కేడి ఽ కో బ్యానర్ పై పంచుమర్తి నరేష్ బాబు ప్రొడ్యూసర్ గా, వాచస్పతి దర్శకత్వంలో వస్తున్న మిస్సింగ్ మేఘన సినిమా లోని 2వ సాంగ్ ను లాంచ్ చేశారు స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు...అలాగే లిరిక్స్ , మ్యూజిక్ బాగున్నాయి.. సినిమా కూడా హిట్ అవుతుంది అని అభినందించారు దిల్ రాజు.

రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రలో గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులు ముందుకు వస్తున్న చిత్రం మిస్సింగ్ మేఘన. ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ సెన్సేషనల్ డైరెక్టర్ వి. వి. వినాయక్ గారి చేతుల మీదుగా జరగగా ... తరువాత సినిమా నుంచి ఫస్ట్"సింగిల్ పిల్ల పిల్ల పిల్ల లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు గారి చేతుల మీదుగా లాంచ్ అయ్యింది. అలాగే 2 వ పాట ను నిర్మాత దిల్ రాజు గారు రిలీజ్ చేశారు...శామ్. కె. నాయుడు సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన ఈ చిత్రానికి ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందించారు.

### దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ

ఎంతో మంది కొత్త వాళ్ళకు అవకాలు ఇచ్చి..పెద్ద ..పెద్ద దర్శకులను చేసిన దిల్ రాజు గారి చేతుల మీదగా మా సినిమాలో 2అం లిరికల్ రిలీజ్ చేయడం హ్యాపీ ఉంది.

మేము రిలీజ్ చేసిన సాంగ్ కు , టీజర్ కు ఆడియన్స్ నుండి .. డిజిటల్ ప్లాట్ఫామ్ నుండి మంచి అప్లాజ్ వస్తుంది... సినిమా విషయానికి వస్తే మంచి ఎమోషనల్ థ్రిల్లర్ తో పాటు క్యూట్ లవ్ స్టోరీ కూడా ఉంది. అలాగే ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కడా మిస్ కాకుండా చేయడం జరిగింది.మా సాంగ్స్, టీజర్ ఎంత బాగున్నాయో..సినిమా అంత కంటే బాగుంటుంది అని తెలియజేశారు..

సంగీత దర్శకుడు ఆర్. ఆర్. ధృవన్ మాట్లాడుతూ : నేను సంగీతం అందించిన మిస్సింగ్ మేఘన లోని సాంగ్ ను దిల్ రాజు లాంచ్ చేయడం చాలా ..చాలా హ్యాపీగా ఉంది..రాజు గారికి మ్యూజిక్ లో మంచి టెస్ట్ ఉంది .అందుకే ఆయన సినిమాలోని పాటలు చాట్ బస్టర్స్ అవుతున్నాయి... అటువంటి రాజు గారు మా పాట విని చాలా బాగుంది అనడం ..మాకు మంచి బూస్ట్ నిచ్చింది.నేనే స్వరపరచి , సంగీతం అందించిన ఈ పాటను దిల్ రాజు గారు లాంచ్ చేయడం నాకు బాగా స్పెషల్.

హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ :



ఎంతో మంది కి లైఫ్ ఇచ్చిన దిల్ రాజు గారి చేతుల మీదుగా నా సాంగ్ లాంచ్ అవ్వడం హ్యాపీ గా ఉంది...ఆయన హార్ట్ ఫుల్ గా పాట బాగుంది.. సినిమా కూడా హిట్ అవ్వాలి అని బ్లెస్ చేశారు...ఆయన అన్నట్టే సినిమా కూడా వచ్చింది..అలాగే ఆడియన్స్ కూడా బాగా నచ్చుతుంది అని కోరుకుంటున్నాను...

క్యాస్ట్ :
రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య, గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు

టెక్నీకల్ టీం :
ప్రొడ్యూసర్: పంచుమర్తి నరేష్ బాబు
కో–ప్రొడ్యూసర్: దివెళా శ్రీనివాస్ రావ్
బ్యానర్ నేమ్స్: ఫస్ట్ కాపి మూవీస్, కేడిఽకో
దర్శకత్వం: వాచస్పతి
కథ ఽ స్క్రీన్‌ప్లే: వనరాజ్
సంభాషణలు: వెంకట్ బద్దిగం
సంగీతం: ఆర్.ఆర్.ధృవన్
ఛాయాగ్రహణం: శామ్. కె. నాయుడు
ఎడిటింగ్: బసవా
కొరియోగ్రాఫర్: జేడీ, ఈశ్వర్ పెంటి
ఫైట్స్: రామకృష్ణ, స్టంట్ శంకర్
లిరిక్స్: ఆర్.ఆర్. ధృవన్, అలరాజు
అడిషనల్ స్క్రీన్ ప్లే: శ్రీధర్ పరిగి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్:
మద్దినేని హరి కృష్ణ
కిషోర్ తోకల
పిఆర్వో: సోమిశెట్టి నాగేశ్వర రావ్ (ాచీ=), తిరుమలశెట్టి వెంకటేష్

# ఇది శాపగ్రస్త కేసు.. ఓటీటీలోకి మలయాళం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్

ఓటీటీ ప్రేక్షకులకు థ్రిల్ పంచడానికి మరో మలయాళ క్రైమ్ థ్రిల్లర్ సిద్ధమైంది. కుంచకో బోబన్, లిజోమోల్ జోసే, రైనా రాధాకృష్ణన్, సిద్ధిఖీ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'ఉన్మాదం' (ఖఅఝఽనష్ఘ్ఎ). గత నెలలో మలయాళంలో విడుదలైన ఈ మూవీ ప్రేక్షకులకు థ్రిల్ పంచింది. ఇప్పుడు ప్రముఖ ఓటీటీ వేదిక సోనీలివ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మలయాళంతో పాటు, తెలుగులోనూ సెప్టెంబరు 4వ (బఅఝఽనష్ఘ్ఎ శ్ తీవశ్రీఝంవ ఙ్వ) తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను సోనీలివ్ పంచుకుంది. 'నాయట్టు', 'జోసెఫ్' తదితర చిత్రాలకు కథ అందించిన షాహి కబీర్ ఈ సినిమాకు స్క్రిప్ట్ సమకూర్చగా, ప్రముఖ ఎడిటర్ కిరణ్ దాస్ దర్శకత్వం వహించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూనే ఫిల్మ్ ఇండస్ట్రీలోకి రైటర్‌గా ఎంట్రీ ఇవ్వాలని కలలు కనే షెల్లీ (కుంచకో బోబన్) అనే పోలీస్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆరేళ్ల కిందట మూసేసిన కేసును షెల్లీ మళ్లీ ఎందుకు ఓపెన్ చేశాడు? ఆ కేసును చూసి అందరూ ఎందుకు భయపడుతున్నారు? నిజంగా ఆ కేసుకు ఏదైనా శాపం ఉందా? తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# రక్షాబంధన్ విన్నర్ "చిరంజీవి" సినిమా గ్రాండ్ సక్సెస్ మీట్

### థియేటర్స్ లో ప్రేక్షకుల రెస్పాన్స్ చూస్తుంటే సినిమా కోసం పడిన కష్టం మర్చిపోతున్నాం - హీరో కికు యనమల

జన తెలంగాణ సినిమా

కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటించిన యూనిక్ సర్వైవల్ థ్రిల్లర్ మూవీ "చిరంజీవి" రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని సాధించింది. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మించారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహించారు. "చిరంజీవి" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ వద్ద రక్షాబంధన్ విన్నర్ గా మారింది. ఈ నేపథ్యంలో చిత్ర గ్రాండ్ సక్సెస్ మీట్ ను ఈ రోజు సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ మాట్లాడుతూ – ఈ టీమ్ లోని వాళ్లంతా ఒక కొత్త కథను, ఎక్స్ట్రార్డినరీ కాన్సెప్ట్ ను నమ్మి నిజాయితీగా కష్టపడి పనిచేశారు. అలా పనిచేసినప్పుడు సినిమా తప్పకుండా విజయం సాధిస్తుంది. ప్రేక్షకుల ఆదరణ పొందుతుంది. కమర్షియల్ గా ఆ సినిమా రేంజ్ ఏంటి అనే కంటే క్రియేటివ్ గా ఎంత పేరు తెచ్చుకుంది, ప్రేక్షకుల్ని ఎంతగా ఆకట్టుకుంది అనేది ముఖ్యం. ఈ సినిమా టీమ్ ఆ విషయంలో విజయం సాధించారు. కొత్త వాళ్లు ఎవరైనా సినిమా చేస్తుంటే ఇలాంటి టీమ్ ను చూసి నేర్చుకోమని చెబుతాను. వీళ్లు నాకు బంధువులు కాదు, ఒక మంచి టీమ్ కు,




జెన్యూన్ టీమ్ కు సపోర్ట్ చేయాలనే నేను ఈ మూవీకి వర్క్ చేశాను. అన్నారు.

డైరెక్టర్ శుభ సాయి వెంకట్ మాట్లాడుతూ – ఈ సినిమా ఫస్ట్ కాపీ వచ్చిన రోజే మేము సక్సెస్ సాధించామని సంతోషించాం. ఎందుకంటే షూటింగ్ టైమ్ లోనే మా సినిమాకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మధ్యలో షూటింగ్ ఆగిపోయింది. మళ్లీ ఎప్పుడు మొదలవుతుందో తెలియలేదు. రిలీజ్ టైమ్ లో ఇబ్బందులు వచ్చాయి. అలా సమస్యలన్నీ దాటుకుని థియేట్రికల్ రిలీజ్ చేసినప్పుడే మేము విజయం సాధించామని నమ్మాం. ఇప్పుడు ప్రేక్షకులు ఆదరించడం నిజమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ సినిమా విషయంలో మేము అనేక దశల్లో సక్సెస్ అవుతూ వచ్చాం. ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకున్నాం. సినిమా చూసిన వాళ్లు మంచి సినిమా అంటూ చెబుతున్నారు. అన్నారు.

ప్రొడ్యూసర్ దీప్తి నడిమింటి మాట్లాడుతూ – మా సినిమాకు విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెబుతున్నాం. సినిమా రిలీజ్ రోజు రిజల్ట్ ఎలా ఉంటుందో అని భయపడ్డాను. నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను. ప్రొడ్యూసర్ గా నేను భయపడితే మిగతా టీమ్ అంతా కుంగిపోతారు. అందకే ధైర్యంగా రేపు అంతా సెట్ అవుతుందని నమ్మాను. కంటెంట్ బాగుంటే చిన్న సినిమానైనా ఆదరిస్తారని మీరు మరోసారి ప్రూవ్ చేశారు. ఈ సినిమా మాకు ఎన్నో ఎక్సిపీరియన్స్ లు ఇచ్చింది. అవన్నీ నెక్ట్స్ సినిమాకు మాకు ఉపయోగపడతాని భావిస్తున్నాం. హీరోయిన్ ఎంపిక విషయంలోనూ సరైన నిర్ణయం తీసుకోలేదు. నేనైతే తెలుగు అమ్మాయిలకు అవకాశం ఇవ్వాలని అనుకున్నా, అయితే మా సినిమాలోని ఒక రొమాంటిక్ సాంగ్ చేసేందుకు తెలుగు అమ్మాయిలు ఇబ్బంది పడ్డారు. నెక్ట్స్ మూవీలో తప్పకుండా తెలుగు అమ్మాయినే హీరోయిన్ గా తీసుకుంటాం. ఈ విజయంతో మా టీమ్ అంతా హ్యాపీగా ఉన్నాం. నెక్ట్స్ కూడా స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న సినిమానే నిర్మిస్తాం. అన్నారు.

హీరో కికు యనమల మాట్లాడుతూ – మా సినిమాకు ప్రేక్షకుల ఆదరణ దక్కడం సంతోషంగా ఉంది. నేను థియేటర్స్ కు వెళ్లి వాళ్ల రెస్పాన్స్ స్వయంగా చూస్తున్నాను. చాలా హ్యాపీగా ఉంది. మూవీలోని ఎమోషన్ కు ప్రేక్షకులు ఎంతగా కనెక్ట్ అయ్యారు అనేది వాళ్ల కళ్లలో తెలుస్తోంది. ప్రేక్షకుల రెస్పాన్స్ చూసి సినిమా కోసం మేము పడిన కష్టం మర్చిపోతున్నాం. చిరంజీవి గారి పేరు పలకాలన్నా మనం హ్యాపీగా ఫీలవుతాం. అలాంటిది ఆయన గురించి నెగిటివ్ గా ఎందుకు చెబుతాం. మా సినిమాలోని కంటెంట్ గురించి తెలియని కొందరు ఎవరో నెటిజన్స్ తప్పుగా భావించారు. మేము నిజాయితీగా మా కంటెంట్ ను నమ్మి సినిమా చేశాం కాబట్టి ఎవరేం అన్నా భయపడలేదు. మా మూవీలో ఈశ్వరీరావు మదర్ క్యారెక్టర్ లో నటించారు. ఆమెతో నా కాంబినేషన్ సీన్ ఒకటి ఉంది. ఆ సీన్ చేసేప్పుడు సెట్ లోని వారు బాగా నటించారంటూ అప్రిషియేట్ చేశారు. అలా వారి ప్రోత్సాహమే సినిమాలో బాగా పర్ ఫార్మ్ చేసేలా ఇన్స్ పైర్ చేసింది. తెలుగు తెరపైకి మరింత మంది కొత్త హీరోలు వస్తారనే నమ్మకం నాలో ఉంది. అన్నారు

నటీనటులు – కికు యనమల, కశిష్ ఖాన్, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ, గిరీష్, తదితరులు

టెక్నికల్ టీమ్
డీవోపీ – రామకృష్ణ
మ్యూజిక్ – శేఖర్ చంద్ర
ఎడిటింగ్ – ఛోటా కె ప్రసాద్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – యష్ మిట్టల్
కొరియోగ్రఫీ – గోవింద్, శుభ సాయి వెంకట్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)
ప్రొడ్యూసర్– దీప్తి నడిమింటి
స్క్రిప్ట్, డైరెక్షన్– శుభా సాయి వెంకట్

